Reg. No 757.

అభినవసరస్వతి

యిదియొక మాసపత్రిక

అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచే

ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 9 | 1917 సం॥ జూన్ | సంచిక 6

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 2 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu, by the Editor Ashtavadhani Janapati Pattabhirama Sastry

శ్రీః

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురుపుష్పగిరిస్వాములవారు

పోషకులు.

1 పాములపాటి సుబ్బయ్యగారు, విలేజిమునసబు, నిడుబ్రోలు.
2 రాజానారయప్పారావు సింహాద్రప్పారావు బహాదరు జమీందార్లు, నూజవీడు.
3 రామసింగుగారు నెల్లుట్ల షాపురపు సంస్థానము మేనేజరు, నెల్లుట్ల
4 రాజా వాసిరెడ్డిచంద్రమౌళీశ్వరప్రసాదు బహాదరుమన్నె సుల్తాన్ గారు, ముక్త్యాల
5 అల్లాడి లక్ష్మణరావుగారు కరణం జంగపల్లి.
6 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు మక్తాదారు చోల్లేరు.
7 అనంతరెడ్డి దేశాయిగారు పోతారెడ్డిపేట.
8 రంగావఝ్ఝల హనుమయ్యగారు జిల్లాకోర్టు వకీలు, గుంటూరు

సహాయులు.

1 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజుంపాడు.
2 చివుకుల అప్పయ్యశాస్త్రిగారు, సికింద్రాబాదా
3 రాయప్రోలు రాఘవదీక్షితులుగారు, పోలీసు సబినస్పెక్టరు దాచేపల్లి.
4 కాకుమాను హనుమయ్యగారు నర్సారావుపేట.
5 బాకరాజు పరాంకుశ[illegible]గారు, యాదవరము.
6 పిల్లలమర్రి సోమయాజులుగారు, తహసీలుదారు నరసారావుపేట.
7 మల్లాది కామయ్యగారు, చింతపల్లిదొరసాని సంస్థానం గుంటూరు.
8 వెంకట నారసింహారెడ్డి దేశముఖుగారు-మిడిదొడ్డి.
9 మెదకు శేషారావు దేశముఖుగారు, నల్లబల్లి.
10 హాజీబు వెంకటరామారావుగారు వకీలు సిరిసిళ్ళ.
11 నరసింహారెడ్డి దేశాయిగారు, కాసరబాద
12 పరాంకుశం శేషాచార్యులుగారు యాదగిరి.
13 తూము నరసింహారావుగారు కట్టింపూడి.
14 చేకుమళ్ళ గోపాలరావుగారు, కరణం, అమిదీపురం.
15 ఉల్లగంటివీరరాఘవరావుగారు, మక్తాదారు ఆనేపురం.
16 బీరకాయల రామారావు దేశముఖుగారు రాయగిరి.
17 తొర్లకొండ హనుమంతరెడ్డిగారు లోలంవగైరాపేక్ దారు, యల్లారెడ్డిపల్లి.
18 శివపురపు వీరభద్రపాళయాజిగారు, సికింద్రాబాదా.
19 శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు తహశీలుదారు జెగితాల.
20 రాయవరపు గవర్రాజుగారు, మూలపేట
21 కాలూరి వెంకటనరసింహంగారు వకీలు, గుంటూరు.

అభినవసరస్వతి

సంపుటము 9 { జానపాడు / పింగళ సం॥ జ్యేష్ఠమాసము } సంచిక 6.

కృతి విమర్శనము.

వసుచరిత్రవిమర్శనము — ఇది శ్రీ విజయనగరమహారాజుగారి సంస్కృతకలాశాలాపండితులగు వఝ్ఝుల చినసీతారామస్వామిశాస్త్రిగారిచేఁ గావింపఁబడినయది. రసవత్తరములగు ప్రబంధములం బఠించి తత్ప్రసానుభూతిచేఁ దాత్కాలికానందమనుభవించు విద్వాంసులు పలువు రున్నను స్వానుభూతినంతయు సక్రమముగ వెల్లడించి పాఠకలోకోపకారము గావించువారుమాత్రము బహు స్వల్పసంఖ్యాకులు ఈగ్రంథకర్త యట్లుగాక వసుచరిత్రలోని ప్రతిపద్యమున్ విమర్శించి యందలి గుణాగుణములన్నియు వెల్లడించియున్నవాఁడు ఈవిమర్శనముఁ జదువ శృంగారనైషధ శృంగారశాకుంతల మనుచరిత్రాది ప్రబంధములకంటె వసుచరిత్రమే మిన్నయని యది చదివినవారికిని జదువనివారికిని విదితముకాఁగలదు. ఇం దేయేగ్రంథముల ననుసరించి యేయేగ్రంథములు వ్రాయఁబడినదియు నేయేవర్ణన మెట్లుండినదియు స్పష్టముగ వివరింపఁబడియున్నది వానిలో వసుచరిత్రకారుని యనుసృతులు పైగ్రంథములకు వన్నెదెచ్చునవిగాఁ గాన్పించుటయు శ్రీహర్షుని నైషధకావ్యమునకుఁ దెలుఁగైన శృంగారనైషధమునఁగూడ వదలిన కొన్నిభాగములు వసుచరిత్రమునఁ గడుమనోహరముగ వర్ణింపఁబడుటయు వసుచరిత్రకారుని వర్ణనములు కొన్ని తనచే ననుసరింపఁబడిన శ్రీహర్షుని నైషధవర్ణనములకుఁగూడ వన్నెదెచ్చుచుండుటయు నర్థద్వయాభాసురములగు వచనములకు వసుచరిత్ర పుట్టినిల్లగుటయు ననుసృతగ్రంథములకంటె ననుసరించిన గ్రంథములు మఱింతవన్నె గలిగియుండవలయుట స్వాభావికమైనను వసుచరిత్రననుసరించి చెప్పఁబడిన కవిరాజమనోరంజనాదులు వసుచరిత్రను మించియుండకుండుటయు వసుచరిత్ర ధ్వనిప్రధానమును వ్యంగ్యప్రచురంబును శృంగారరసబహుళంబును నైకైశిక్యాది వృత్తులకును వైదర్భిప్రభృతి రీతులకును నాలవాలమైయుండుటయు మొదలగు గుణములిందుఁ బ్రదర్శింపఁబడియున్నవి. వసుచరిత్రయందు గిరికావసురాజుల రత్యుపరతివర్ణనము మొదలగు కొన్నిచోట్ల సంభోగశృంగారము బట్టబయలుగానున్నప్పటికి నిట్టిలోపము సర్వప్రబంధసామాన్యమేయగుటఁ బ్రబలదోషము లేమియు లేవనుచు నితరులు దోషములుగా నెంచిన ముసలిమాడలు మొదలగువానిని దగుసమాధానములతో దోషాభాసములుగానే నిరూపించి తుద కర్థద్వయఘటన ప్రాసానుప్రాసాదిరచన మొదలగువానివిషయమునఁ గొన్ని యత్యల్పదోషములుండుటకుమాత్ర మొప్పుకొనఁబడియున్నది. వేయేల? ఇందలి గుణాగుణములఁ జర్చించుపట్ల సాహిత్య

దర్పణాది బహుగ్రంథదృష్టయగు నీయనవిమర్శన మొకలక్షణగ్రంథమై చదువరుల కుపకరించుననుట కావంతయు సంశయములేదు. ఇందు వసుచరిత్రకారుని కాశ్రయమైన యాస్థానముచరిత్రనుగూర్చి విపులముగాఁ జర్చించుచు ఎపిగ్రాఫీష్టురిపోర్టు ఎపిగ్రాఫియాయిండికి ఫర్గాటసెంపైర్ జిల్లాశాసనములు మొదలగు నాధారములచేఁ జరిత్రకారులగు చిలుకూరివీరభద్రరావుమున్నగువారి వాదముల సప్రమాణముగ ఖండించియున్నవాఁడు తుదకు ఒట్టుమూర్తియే రామరాజభూషణుఁడని సిద్ధాంతీకరించి, ఉ॥ తేనియలొల్కు మాటలను దిసి తీఁగెలు పోనికూర్పులున్ । వీనులవిందుచేసెడి నవీనమృణాళమృదూక్తివైఖరుల్ । తో నరుదెంచు వ్యంగ్యములతో నలరారెడు నైజభూషణల్ । పూనకకూర్చ రామనృపభూషణు నైపుణ మెన్న శక్యమే॥ యనివసుచరిత్రకారుని యౌత్కృష్ట్యమును వెల్లడించిన యీగ్రంథకర్తయుద్యమ మెంతయు శ్లాఘనీయము ఈయన విమర్శకతాశక్తియు నుభయవ్యాకరణ నైపుణియు నలంకారశాస్త్రప్రావీణ్యము నసామాన్యములే యైనను గొన్నిచోఁ నలవలన హృదయముమాత్రము గ్రామ్యవాదుల కొంకింత యనుకూలమై యున్నటులఁ గానుపించెడిని అస్థిరములయిన యలంకారములలోని శబ్దాలంకారములవంటివే యైన ప్రాసవిశ్రమముల నియమమందలి యనిష్టమును వ్యర్థపదప్రయోగ మాంధ్రవాఙ్మయసామాన్యమే యనుచు వ్యర్థపదప్రయోగరహితమని కవిలోకమంతటిచేతను గొనియాడఁబడెడి భారతమందు సైతము వ్యర్థపదప్రయోగమున్నట్లభిప్రాయపడుటయుఁ బైవిషయమునకుఁగల సూచనలుగాఁ గనుపట్టెడిని. అట్లుచూచిన నాంధ్రవాఙ్మయమున నేకాక సంస్కృతవాఙ్మయమునను వ్యర్థపదప్రయోగమునకవకాశమున్నయది అందును గణయతినియమము గలిగియేయున్నది కావున వ్యర్థపదములు పడకతీరవు అట్లని యందలి యతిగణనియమము వదలుడు మేని యాంధ్రమునఁ బ్రాసవిశ్రమనియమమును వదలివేయవచ్చును ప్రాసవిశ్రమములు శబ్దాలంకారములవంటివే యగుఁగాక వానివలన వచ్చెడిశోభ వర్ణనాతీతమగుటవలన నాదిలాక్షణికులచే నంగీకరింపఁబడిన యీనియమ మెన్నటికిని నతిక్రమింపఁదగినది కాదు ఈగ్రంథమున "స్వారస్యములుగాని ప్రయోగములను దిద్దుటలోఁ గంకణముకట్టుకొనియున్నాఁ"డని యప్పకవి విషయమునఁ జేసిన దోషోద్ఘాటనముకూడ విచారణీయము వసుచరిత్రలోఁ జ్యోతిసంస్కృతులులేవనుటను సాధించుపట్ల నాత్రేయగోత్రియుఁడై యిత్యాదు లాత్రేయగోత్రియుఁడై యిత్యాదులేయను నమ్మకము తనకెట్లు గలిగెనో రలలకు యతిలేకుండుటను సాధించుపట్ల గోలంబాలకాదులు లోలంబాలకాదులేయనునమ్మక మప్పకవికిని గలిగియుండవచ్చును ఇట్టిసద్గ్రంథకర్తలకుఁ బ్రోత్సాహ మొసంగియాగ్రంథములఁబ్రకటించి పాఠకలోకమునకు బహూపకార మొనరించు వావిళ్ళవెంకటేశశాస్త్రిగారాయురారోగ్యములు గలిగిచిరకాలము మనుదురుగాక. ఈగ్రంథము వెల 0-8-0 వలయువారు చెన్నపురిలోని వావిళ్లరామస్వామిశాస్త్రులు, అండ్ సన్సు వారికి వ్రాసికొనవలయును.

బాలస్వామిలీలలు.

చదువరులారా!

అద్వైతానందతీర్థులను నొకస్వాములవారు శంకరసిద్ధాంతమునకు విరుద్ధముగఁ బ్రభయను నొకగ్రంథము వ్రాయుటయు దానిని ఖండించుచు మల్లాది రామకృష్ణసోమయాజులుగారు భ్రమభంజనియని మఱొక గ్రంథము వ్రాయుటయు దానిపై నేన్నో దోషాభాసములఁ జూపుచుఁ గల్యాణానందభారతులను మఱొక బాలస్వాములవా రహంకారధ్వంసినియని మఱొకటి వ్రాయుటయు నిది యహంకారసూచనియే కాని యహంకారధ్వంసిని కాదని నేనభిప్రాయమిచ్చుటయు నీపత్రిక పూర్వపుసంచికలలో మీరు చదివియుంటిరి, తనగ్రంథముపై వ్యతిరేకాభిప్రాయమిచ్చినందులకుఁగా నాబాలస్వాములు నాపేర,

“నీవు 1916 డిశంబరునెలలో ప్రచురించిన యభినవసరస్వతీ పత్రికను గావించిన కృతివిమర్శనమున సిద్ధాంతములతోడను గుప్తధిక్కారముతోడను దులదూగుచున్నది. మల్లాది రామకృష్ణసోమయాజిపై మేము జేసిన ప్రతిజ్ఞయు నిచ్చిన యాంతుపత్రికయు, నాతనిపలాయనాదికమును జగద్విఖ్యాతములై యున్నవి.

ఓరుగంటి గ్రామమున రామకృష్ణసోమయాజికిగల్గిన పరాభవాధిక్యమును నీవు కన్నులారఁజూచియుండియు నిట్టియసత్యోక్తులను వ్రాయుటయేకాక యతనితోబాటు గురుధిక్కారమును గావించియున్నాడవు. నీవ్రాతయంతయు రామకృష్ణసోమయాజి వ్రాతతో సర్వవిధములఁ జేరియున్నది, కావున నింతటనైనఁ గన్నులు తెరచి యీశ్రీముఖమును జూచుకొనిన పదునైదుదినములలో క్షమాపణను బంపుకొనవలయును లేకున్న రామకృష్ణసోమయాజికి గావించినచర్య నీకును నీపత్రికకును గూడ గావింపబడునని తెలిసికొనవలయును మనుజునకింకధికము తెలుపవలసిన యవసరములేదు.”

అని 25-4-1917 వ తేదీ నొకరిజెష్టరినోటీసు వ్రాయ నది జవా బీయఁదగినంత మంచిస్థితిలో లేదని నేను మిన్నకుంటిని. 23-4 1917 తేది శివపురపు వీరభద్రపాకయాజిగారి ద్వారమున మఱియొకనోటీసు పంపఁబడి నదియుఁ దాదృశము యని ప్రత్యుత్తర మీయనైతిని అందుపై 25 5-1917 వ తేది,

"శ్రీభరతఖండస్థిత శృంగేరీశ్రీవిరూపాక్ష పీఠాధ్యక్ష బాలస్వాములు శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యవర్యేత్యాదిసకలబిరుదావళీ విరాజమాన శ్రీకళ్యాణానందభారతీస్వాములవారు చాతుర్వర్ణ్య శిష్య బృందములకు నారాయణస్మరణ పూర్వకముగ వ్రాయించిన శ్రీముఖము.

బెజవాడగ్రామ నివాసియగు మల్లాది రామకృష్ణసోమయాజి యను నాతండపసిద్ధాంత భూయిష్ఠమగు భ్రమభంజనియను పొత్తము నొకదాని రచించిప్రచురింపనాతని శ్రేయస్సాధనతోజ్ఞానము కొఱకును, లోకోపకారముకొఱకును, నద్దానియందలి దోషములమేము వెల్లడింప నాతండు దురహంకారముచే నసందర్భ ప్రలాపభూయిష్ఠమగు బాల బోధినియను పొత్తమును బ్రకటించుచు జగద్గురు సామ్రాజ్యాభిషిక్తుల మగు మమ్ములధిక్కరించుటయు, నందుపై నాతండపసిద్ధాంత ప్రతిపా దనగురు ధిక్కారదోషదూషితుండని మాచేనభిషేపింపఁబడినట్లు మా శ్రీముఖములవలన వెల్లడింపఁబడియున్నది. ఇట్టిదోషమునకాతఁడుతగు విధమున ప్రాయశ్చిత్తమును గావించుకొని మాకుక్షమాణమునిచ్చి దోషవిముక్తి జెందక విచ్చలవిడిగఁ దిరుగుటయట్లుండ మీదుమిగిలి తావ్రాసిన యపభ్రంశములు సుసిద్ధాంతములని భ్రమపెట్టి లోకులకు గల గురుభక్తిని జెఱిపి కుమార్గమునకు ద్రోయయత్నములు చేయు చున్నవాఁడు.

ఇతని మాయోపాయములలో గొందరుతుచ్ఛబుద్ధులు కూడ జేరిలోకవంచనము చేయనారంభించినట్లు సుస్పష్టముగమాకు దెలియ

వచ్చుటచే నట్టి వంచకులవలనో బడిమాయొక్క చాతుర్వర్ణ్య శిష్యబృందము భ్రమ చెందకుండ నీశ్రీముఖమునంపించుచున్నవారము.

౧. రామకృష్ణసోమయాజితోఁ జేరినవంచకులలో నగ్రగణ్యుఁడు గుంటూరుజిల్లా జానపాటి గ్రామనివాసియగు జానపాటి పట్టాభిరామశాస్త్రియను నాతడు. ఈతడువిశ్వబ్రహ్మకు బానిసయగు నభినవ సరస్వతియను పత్రికకు నధిపతియట. ఇతఁడు తనయభినవ సరస్వతి (1916 వ సం॥ డిసెంబరు) సంచికయందు గృతివిమర్శనమను శీర్షిక క్రింద మాచే రచియించఁబడిన యహంకారధ్వంసిని ప్రథమాహ్నికమునువిమర్శించు వానివలె నటించుచుగురుధిక్కారపూర్వకాపసిద్ధాంతముల గొన్ని ప్రకటించుచు రామకృష్ణసోమయాజి భ్రమభంజన్యాదులు సర్వసమంజసములనినిర్వచింప నంతులకు దగువిధమున క్షమాపణమీయవలెనని యీక్రింద నుదహరింపంబడిన శ్రీముఖమునంప నద్దానినందుకొని మృతకళేబరమట్లు మౌనముద్ర ధరించి యున్నవాఁడు. లోకవంచకులకిట్టి మౌనముసహజశరణమె ఇంతియెకాదు. ఈతఁడు హంపివిరూపాక్షపీఠమను పేరనో శతాబ్దమునుండి నైజాము రాజ్యమున జగద్గురు పీఠద్రోహులును జగద్వంచక శిరోమణులును నగుపీఠాధిపప్రభృతులతో నేకీభవించి జగద్గురుసామ్రాజ్యము నందియున్న శృంగేరీ శ్రీ విరూపాక్ష పీఠాధిపతులగు జగద్గురు శ్రీబోధానంద శ్రీభారతీస్వాములవారిని నిందించుచు 1916 సం॥ జూలైసంచికలో నొకవ్యాసమును బ్రకటించె కావున నీజానపాటి పట్టాభిరామశాస్త్రియనునాతఁడు జగద్వంచకులతో జేరిన యతివినిందకుండనియు, లోకవంచకుండనియు, నీతనియభినవసరస్వతి లోకవంచకురాలగుటచే సర్వథాహేయమనియు గుర్తెఱింగి వైదికమార్గనిరతులెల్లరు చరించెదరుగాక యనియిందు మూలముగ శాసించుచున్నారము.

౨. అభినవసరస్వతీ పత్రికాధిపతి తాను లోకమునకుఁగావింపఁదలఁచిన దౌర్జన్యమునకు సహాయులుగ నిరువురిని జేర్చుకొని తాను

హారలతో నేకీభవించుచున్నారని యుదహరించుచున్నారు. అందు ప్రథమగణ్యుఁడు బెజవాడ గ్రామనివాసియగు జంధ్యాలగౌరీనాథ శాస్త్రియను నాతఁడు. పత్రికాధిపతి వ్రాసిన విషయములనుగూర్చి యాతనికి మేము 7-4-17, 19-4-17, 2-5-17, తేదులందు క్రమముగా మూఁడు శ్రీముఖములనంప నందు మొదటిదానికి నసంబద్ధమగు ప్రత్యుత్తరమిచ్చి పిదప రెంటికిని బదులు వ్రాయుటకుఁ గాలుసేతులాడక పైఁ బత్రికాధిపతివలె మౌనముద్రధరించి యున్నవాఁడు కావున నీగౌరీనాథ శాస్త్రియను నాతఁడుగూడఁ బైపత్రికాధిపతితోఁ దుల్యుఁడుగ వైదిక మార్గనిరతులచేఁ బరిగణింపఁ బడవలెనని శాసించు చున్నారము.

3. పత్రికాధిపతికి రెండవదిక్కు వామదేవానందస్వాములట! ఆబాలగోపాలము సువ్యక్తములగు రామకృష్ణసోమయాజి యసంగతములు సర్వసమంజసములని చెప్పసాహసించిన యాతనిపారివ్రాజ్యమును పాండిత్యమును సందేహాస్పదములుగనున్నవి. "భ్రష్టస్యకావాగతి" యనుధైర్యముతో విచ్చలవిడిగఁ దిరుగు పరివ్రాజకబ్రువులు కలిపురుషున కత్యంతసారథులని గుర్తెరింగి శిష్టులువర్తింపవలెనని శాసించుచున్నారము."

అని యొక కరపత్రము ప్రచురించి పెక్కండ్రకుఁ బంపుచున్నవారు. ఇట్టి తదీయ వచోమార్దవమునంతయు మీయెదుటఁ బెట్టి తద్యోగ్యతానిర్ణయమందలి భారమును మీకేవదలి 'శ్రీభరతఖండస్థితశృంగేరీశ్రీవిరూపాక్షపీఠాధ్యక్షు'యనియు శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యవర్యేత్యాది సకలబిరుదావళీవిరాజమానయనియు నాయన యుపయోగించుకొనిన పీఠాధిపత్యద్యోతక విశేషణములనుగూర్చి యొకింత వ్రాయనెంచితిని. శృంగగిరివిరూపాక్షపుష్పగిరిపీఠాధిపతులీమధ్య దేశమందంతటను నాచారవ్యవస్థాపకులై సంచరించుచుండుట యెల్లరెఱింగినవిషయమే. అందు విరూపాక్షపీఠాధిపతులు తమ యధికారమునకు లోఁబడియున్న యేలూరు మొదలు జగన్నాథమువఱ

కుగలదేశమున నొక యుపపీఠము నేర్పఱచి తమరు విస్తృతమైన నిజా ముఱాజ్యమందే తిఱుచు సంచరించుచున్నవారు. అది యుపపీఠముగా దనియు శృంగగిరిపీఠముపైఁ గూడ నధికారము గలిగియున్నదనియు దానికి నేనే యధ్యక్షుఁడననియు బోధానందభారతులను మఱొకస్వాములవారు పోరాడుచున్నవారు కాని విరూపాక్షపీఠము క్రిందిదైనను గాకున్నను నిదియు నొక పీఠమేయనియు నీస్వామిమాత్ర మాపీఠమునందు శాస్త్రోక్తప్రకార మధిష్ఠింపఁబడినవాఁడు కాఁడనియు ధర్మాధికారులచేఁ దీర్మానింపఁబడుటయేకాక తద్దేశవాసులగు వైదికమార్గనిరతులు పలుమంది యాయనయాచార్యత్వమున కిష్టపడక విరూపాక్షపీఠాధిపతులవలనఁ బ్రకృతమీకాకరపత్రిపీఠమను నామాంతరముగల పీఠమున కధికారము నొందియున్న సచ్చిదానందశంకరభారతీస్వాములకుఁ బీఠమర్యాదలు జరుపుచున్నవారు. తరువాత నాబోధానందస్వాములవారు సికింద్రాబాదునగరమున కేగి శృంగేరివిరూపాక్షపీఠాధిపతులమని చెప్పుచుఁ బీఠమర్యాదలందవలెనని యెంతప్రయత్నించినను దద్దేశవాసులుగూడ నందులకియ్యకొనమిఁ గొంతకాలము సొంతభక్తులు చేసికొని తుద నుత్తరదేశమునకుఁ దీర్థయాత్రాపరాయణత్వమున వెడలిపోయిరి. ప్రకృతపు బాలస్వామి యాబోధానందస్వాములకు శిష్యులఁట. ఈయన్నఁగో యాస్వాములవారు వ్యాధిపీడితులై జీవితాశవదలి తనను సన్యాసమునకుఁ జేర్చికొనఁ బీఠాధిపత్యము వచ్చునన్న యాశను బాలుఁడు బాలురయ్యు బాలయగు గోల్లపై జ్వాలిమాలి తదుపదేశముం గైకొనిరఁట. తదుపరి మరల గురువుగా రారోగ్యయుతులై తత్పీఠమాయన కధీనము చేయక స్వయముగనే సంచరించుచుండిరఁట. వారి యనంతరమున నీబాలస్వాములు లాపీఠమునకు వారసులఁట. మఱిఁ యిప్పుడో జగద్గురుత్వసామ్రాజ్యమున కభిషిక్తులుగాఁబోవువారగుట నప్పుడే చతుర్వర్ణజనములను శాసింపఁబూని యసమంజసుని బాలచేష్టల జ్ఞప్తికిఁ దెచ్చుచున్నవారు.

వృద్ధస్వాముల పీఠాధ్యక్షతయే యటులుండఁ దమ వేమిచేయుననియో బాలస్వాములు పదేపదే శాసనములఁ బంపుచున్నవారు. వరంగల్ నగరమున జరిగిన బ్రహ్మసత్రములో భాష్యప్రవచనసేయుచున్న మల్లాదిరామకృష్ణసోమయాజులుగారికిఁగూడ నీబాలస్వాములు 5-12-1915వ తేది నిట్టిపత్రమొకటి పంపియుండిరి. తత్రత్యులు దాని నంగీకరింపకపోఁగాఁ బైపెచ్చు తత్పత్రము వ్రేసిన బ్రాహ్మణునీ బహిష్కృతునిజేసి సభాప్రదక్షిణాది ప్రాయశ్చిత్తశుద్ధుఁడైనపిదపఁ బంక్తికి దీసికొనియుండిరి. ఇదియే రామకృష్ణసోమయాజులుగారికి గావించిన చర్య. ఆచర్యయే ఇప్పుడు నాకును జంధ్యాలగౌరీనాధశాస్త్రిగారికని వామదేవానందస్వాములవారికిని గూడఁ గావించిరి. మాయందఱియభిప్రాయము నిజముగానే ప్రామాదికమైనను బాలస్వాములు నిజముగానే పీఠాధిశులైనను వారుగావింపవలసినచర్య యిదికాదు. ప్రభువులు ప్రజలయెడలఁగాని గురువులు శిష్యులయెడల గాని తండ్రులు కుమారులయెడలఁగాని ప్రథమము సామదానభేదము లుపయోగించి వానికివశ్యముగానప్పుడు దండోపాయమువిధింతురు. అంతియేకాని మొదటికిమొదలే తురీయోపాయమునకుఁ దొడంగరు. అది న్యాయ్యమును గాదు. బాలస్వాములు తమరు తురీయాశ్రమస్థితులుగావునఁ దురీయోపాయమే యుక్తమని యనుకొనిరేమోకాని యూయభిప్రాయము మరల్చుకొని క్రిందికిదిగుట యుక్తము మేము వ్రాసినవి తమకుఁ దప్పనితోఁచినప్పుడు సభాముఖముననో పత్రికాముఖముననో ఖండించి యాఖండనము పదిమందిపండితు లొప్పుకొన్నమీఁదఁగూడ మేము మాయభిప్రాయముమరల్చుకొనకుండినఁ జతుర్థోపాయమున కప్పుడు యత్నింతురుగాకయని శ్రీ బాలస్వాములవారికివిన్నవించుకొని వారికిని వారితిల్లకునుబది వేలవందనము లాచరించుచున్నవాఁడను.

వ॥ అ॥

ఉ॥ * ఈయనిమాట వాస్తవమో యేనొక దమ్మిడిగూడ నిందుఁ జం
దా, యది యెప్పుడేర్పడెనొ తాతలనాఁడు, ద్విజాతు లొక్కరే
నీయరు, కాన నేను నదియేవిధ నియకయుంటి, నంతెకా
నీ యిడకున్నమాత్రమున నేను దదర్చకు నగఁజెల్లదే॥ 127

ఆ॥ సంఘమెల్లఁ జేరి చందాలు వేయున
ష్ఠ్రగవర్ణ మనెడి యాదరమున
వదలియుండఁబోలు వాస్తవమరయు కొఁ
బ్రథమకాలమందు బ్రాహ్మణులను॥ 128

ఆ॥ § పాతపాటియమ్మపదము తెలుంగొటఁ
బొత్తములను లేకపోపుఁగాక

---

(22) ఈదావావిషయములో నీతీర్పు చాలదు ప్రతివాదులు బ్రాహ్మణులుగా నెంచఁబడకపోయినప్పటికి దావాగుళ్ళలోఁ బ్రతిష్ఠచేయఁదగుదురా తగరా యనునంశము విచారింపవలసియుండును సాక్షు లీవిషయమై వాడుకలో నేలాగున్నట్లు చెప్పినారో విమర్శించెద వాదితరఫు 2 వ సాక్షి (శిష్టాసీతారామశాస్త్రి) బ్రాహ్మణేతరులుకూడఁ గొన్నిచోట్లఁ బ్రాణప్రతిష్ఠచేయుదురనియు నట్టిగుళ్ళలోఁ బ్రాణప్రతిష్ఠచేయువారును నంతకంటెఁదక్కువకులమువారును బూజఁజేయుదురనియుఁ జెప్పినాఁడు శాస్త్రములలో శిల్పులనిచెప్పఁబడెడి విశ్వబ్రాహ్మణులు బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రజాతులు నాలిగింటికన్న హెచ్చో సమానమో చెప్పలేకపోయెను. ఆయన చెప్పినప్రకారము చాలకాలముక్రిందటనే గ్రామదేవతలపూజలు బ్రాహ్మణులు మానుకొనిరి. హీనజాతులవాండ్రు పశువులను బలులిచ్చుటవలనను నాబలులు తమ రీతుఁగూడమగనుకను బ్రాహ్మణులు పూజచేయుట మానుకొనిరి. వాదికూడ నీదావాగుళ్లు ప్రథమమం దెవరుకట్టినారో విగ్రహముల నెవరుప్రతిష్ఠచేసినారో తనకుఁ దెలియదని చెప్పెను

* ఈప్రతిష్ఠకుఁగూడ బ్రాహ్మణు లెవరును జందాయీయలేదు వాదికూడ నొకదమ్మిడైనను నీయలేదు నైవేద్యములు మొదలైనవితీసికొనునది కుమ్మరులు, వా శూద్రులలోఁ దక్కువజాతివారు బ్రాహ్మణులు నైవేద్యములలోఁగాని యితరలాభములలోఁగాని భాగమనుభవింపరు.

§ పాతపాటమ్మ నూతనముగా స్థాపనచేయఁబడినది ఆదేవతలపేళ్లు మతగ్రంథములలో నెక్కడను గనఁబడవు-

• అంతమాత్రముననె యామె దేవతగాక
దయ్యమనఁగఁబడుచుఁ ద్యాజ్యయగునె॥ 129

ఆ॥ గ్రామదైవతంబె కాని యాపాతపా
టమ యపూజ్యమైన యన్యగాదు
గ్రామము ల్ధరిత్రిఁ గలవు పెక్కులుగాన
నూరికొక్కనామ ముంచఁబడియె॥ 130

ఆ॥* ప్రకృతియొక్కకలలె పరికింప గ్రామదే
వతలు, వాని మానివరులుగూడఁ
గొలిచియుండి, రట్టిగొప్పదేవతలనే
దయ్యములుగననుట తప్పు తప్పు॥ 131

ఆ॥ దయ్యమన్న జను లతజ్ఞులై చులకన
గాను జూతు రంతెకాని తలఁప
దైవశబ్ధభవమె దయ్యంపుశబ్దంబు
దాన దయ్యమన్న దైవతంబె॥ 132

ఆ॥ అట్టిదైవతంబు లార్యులయవిగాక
నార్యజనుల వెట్టులగును దలఁప
వానిఁగొలిచియున్నవరమును లార్యులే
కారొ భూమిసురులె కారొ తారు 133

• అవి కలరా స్ఫోటకము మొదలైన తెవ్వులు దేవతలమహిమవల్లఁ గలుగుచున్నవనియు వీనిని దృప్తిచెందించిన నా తెవ్వుళ్లు పోవుననియుఁ దలంచుచు నేమియుఁ దెలియక మూర్ఖులైన గ్రామ్యులయొక్క దయ్యములై యున్నవి. బహువిధముల నీదేవతలార్యులవి కాక ప్రథమమందుండిన యనార్యజనులవయి యుండవచ్చును. వాదితరఫు 6 వ సాక్షి గుడిలోఁ బూజ గొల్లవాఁడు చేయునని చెప్పను

దేవీభాగవతము-నవమస్కంధము-ప్రథమాధ్యాయము.

* యాయాశ్చ గ్రామదేవ్యస్స్యు స్తాస్సర్వాః ప్రకృతేః కలాః పుష్పధూపాదిభిర్భక్త్యా పూజితా మునిభిస్సదా। కలా యాయా స్సముద్భూతాః పూజితా స్తాశ్చ భారతే॥ ౧౫౭॥ పూజితా గ్రామదేవ్యశ్చ గ్రామేచ నగరే మునే!

ఆ॥ గ్రామదైవతములఁ గామించి మునిజను
ల్గొలిచినటుపురాణములనుగలదు
తన్మసుపర్వుఁడైనచారుదత్తాఖ్యుండు
గొలిచినటుచరిత్రకూడఁదెలుపు॥

చ॥ పశుబలులీయఁగాఁబడెడి పాపపుదేవతలంచు నెంచి యే
దిశనొ త్యజింత్రుగాక మహిదేవులు వానిని, దానసేమి, యీ
దిశఁగలఁ బల్లెలం బురుల ధీమదనీకముసైత మాత్మగు
ర్వ్రిశమనగోరి యష్టపుడు భక్తిని గొల్చుచునుంట సత్యమా॥ 135

శా॥ ఈమధ్యంగద స్ఫోటకామయముచే నెంతే ప్రజానష్టిగా
ధీమన్నాగరికాళికూడఁ గడుభక్తిం దాము పోలేరమ్మన్
క్షేమాభ్యర్థనపూర్వకంబుగను గొల్చెం జాల గుంటూరిలో
శ్రీమించంగను భక్ష్యభోజ్యములనుం జేయించి యర్పించుచున్॥136

క॥ అంతటిగుంటూర్పురిసే।యంతటినాగరికజనులెయర్చింపంగన్
జింతిలుదుగ్రామదేవత।చెంతకుద్విజులేగిపూజచేయరనుటకున్॥

ఆ॥ చదివిఇంగిలీషుస్వాతంత్ర్యమూనంగ।జూచువారికెదియుఁదోఁచిలేరు
భూమిసురులతోడఁబోలుటకై ప్రజ।వాంఛసేతునతఁడువ్రాయఁడొక్కొ॥

చ॥ కొలుతురొ లేదొ వేఱొకటఁ గుంభినిదేవులు గ్రామదేవతన్
నిలుపుఁడు, జానపాటికడ నేమముల్తొమత నాదినుండియున్
గొలుచుచునున్నవార్పద కనుంగొన, నేమిటికింక నీగతిన్
గొలుకుట పూజచేయరని కేవలమిథ్య యథార్థమట్టులన్॥ 139

క॥ *కరణముసాక్ష్యంబొయిఁక।ధరణీసురవరులుగ్రామదైవతపూజ
ల్జరుపమికినగుప్రమాణము।పరిశీలకుఁడైనతీరుపరికరయంగన్

---

* ప్రతివాదులతరపు 8 వ సాక్షి యాయూరికరణమును బ్రాహ్మణుడును నయియున్నాఁడు- ఆయన 1 వ ప్రతివాదిచేఁ బ్రతిష్ఠజేయఁబడకపూర్వ మూగళ్లలో 2 విగ్రహాకారము లేని రాళ్లున్నవనియుఁ గొన్నిరోజులక్రింద గ్రామపురోహితులు వానిని విగ్రహములఁగాఁ జేయించినారనియుఁ జండాలు బ్రాహ్మణేతరులయొద్దనే పూజలుచేయంబడినవనియు వైదికులుగాని నియోగులుగాని గ్రామదేవతలను బూజింపరనియు వారింటియొద్దనే గోడలకుఁ బసపును గుంకుమయుఁ బెట్టి పూజింతురనియు వాడినినితరబ్రాహ్మణులను విశ్వబ్రాహ్మణులు ప్రతిష్ఠచేయవచ్చునాయని యడిగినాననియు వానికి వారొప్పుకొన్నారనియు 1 వ ప్రతివాది ప్రతిష్ఠజరిగించినపుడు వాడి యున్నాఁడనియుఁ జెప్పెను-

శా॥ మేజస్ట్రేటు సమక్షమందునను నిమ్మెదిన్యమర్త్యాళితోఁ
బూజల్ చేయును గ్రామదేవి కనుచుం బూర్వంబువాక్రుచ్చి యీ
రో జీరీతివచించినందులకునై రుష్టుండు కాకుండెకా
కోజం గైకొనె సత్ప్రమాణముగ నీయుద్యోగి తద్వాక్యముల్॥ 141

క॥ తప్పక ప్రాసిక్యూషను
తప్పధుసాక్ష్యంబుక్రిందఁ దాజరుపఁడగన్
గొప్పప్రమాణముగాఁగొనె
నప్పారులు, గ్రామదేవి నర్చింపమికిన్॥ 142

ఆ॥ ఏదివచించెదొల్లి నితఁడు మేజస్ట్రేటు
చెంత నద్ది నేను జెప్పలేవ
టంచు నిటువచించె నంతకంటెను దప్పు
సాక్ష్య మేమియుండు జనులు! చెపుఁడు॥ 143

క॥ చదివి వినిపించి నాఁడఁట
కద మేజస్ట్రేటుగారు కరణంబునకున్
అది యతని చెవులఁబడమికి
నెదియో కలయట్టిహేతు వెఱుఁగఁగవలదే॥ 144

మ॥ కనులం గారముచల్లినట్లు తనదౌ కైఫీతె తా నీయలే
దను ధన్యాత్ముని తప్పుసాక్ష్యమె ప్రమాణార్హంబుగాఁగొన్న యీ
మునిసిఫ్ తీరు పదెంత న్యాయమగునో ముంజేతగ్రాల్ కంకణం
బున కద్దంపుఁబనేమియంచు మహి సద్బుద్ధుల్ పరిసంగింపరే॥ 155

తే॥ ఇట్టికరణముసాక్ష్యమే యెడఁదనమ్మి
ద్విజులుకొల్వరు తద్గ్రామదేవిననుచు
నిక్కమయినట్టి వ్యాజ్యంబు నెట్టివేయఁ
గలుగు వాదుమనఃక్షోభ దెటుపవశమొ॥ 146

పెండెటిప్రతివాది ప్రతిజ్ఞచేయుట కైమైన నవిష్టమున్న యెడల వాది యీనటికి రాకపోవలసినవాఁడే.

* ఆ॥ కరముఁ బెద్దచేసెఁ గరణానకన్నయ్య మా
యూరి పెద్దకాఁపుగారి వితఁడు
సిస్తు నాల్గునూర్లు చెల్లింతునని చెప్పు
నుబ్బి మోతుబరిగ నొగి గ్రహించె॥ 147

ఆ॥ సిస్తు నాల్గునూర్లు చెల్లింతుననుమాట
మొదటి యన్నృత మరయ మోతుబరిది
అతనితండ్రి తెపుడొ యవిభక్తులుగనున్న
నాఁడు కట్టిరంట నాల్గునూర్లు॥ 148

ఉ॥ అల్ల విలేజిమున్సి భిడినట్టి రసీదులఁగాంచియో మెటో
తెల్లముఁ జేసికోఁదగిన దీనిని ద్వేషముఁబూని చెప్పు నీ
కల్లరినోటిమాటలకె గట్టియొనర్చి తదుక్తమైన యా
యెల్లప్రవృత్తి సత్యమనియెంచుట చాలఁబ్రమాద మారయన్॥

ఉ॥ సిస్తు మఱింతయిత్తునని చెప్పినయట్టి మనుష్యునెల్లనున్
విస్తృతసత్యవాక్యునిగ వేగ్రహియించిన సత్యదూరమా
ప్రస్తుతకాలమం దెవరుపాల్పడకుండెద రిట్టిచేఁతకున్
149 దుస్తరమింక వ్యాజ్యములతోఁ బ్రజ న్యాయముపొంది రాకకున్

* 4వ సాక్షి (పెద్దకాఁపు) తాను జిన్నవాఁడైయుండఁగాఁ బ్రతివాదికులము వాఁడగు నందిగామ చెన్నమల్లయ్య ప్రతిష్ఠ జరిపినాఁడనియుఁ బూజకు బ్రాహ్మణులెవ్వరు నేగరనియు గొల్లవాఁడును గుమ్మరివాఁడును బూజారులనియు నీగుళ్లు శూద్రులవేకనుక విశ్వబ్రాహ్మణులకుఁగూడ నీపూజతో సంబంధములేదనియుఁ బ్రతిష్ఠచేయు సమయమందు వివాదమేలేదనియు వాదికూడ నున్నాఁడనియు నీవివాదము దేవతకర్పించిన వడ్లు గుడ్డలు పంచుకొనునప్పుడు ప్రారంభమైనదనియు వాది గ్రామపురోహితుఁడు గనుక సగపాలు కావలెననెననియు నాయన భాగార్హుఁడు కానందునఁ బ్రతిష్ఠచేసిన మొదటిప్రతివాదికే యంతయుఁ జెందవలెనని గ్రామస్థులు చెప్పిరనియు జనులందఱికిఁ జాలఁ గష్టము గనుండకుండుటకుఁ గొద్దె కట్నము తీసికొనవలసినదని Iవ ప్రతివాదికిఁ బ్రాది శిక్షాతసుచేసెననియుఁ జెప్పెను. ఈనాలుగవసాక్షి సర్కారునకు నాలుగు వందలయేబదిరూపాయలు సిస్తు చెల్లించును.

ఆ॥ కూడుగుడ్డలేని కుమతి నేఁజెల్లింతు
వేయిసీస్తటన్న న్యాయకర్త
యాతఁడిచ్చుసాక్ష్య మహా నిజంబన్నచో
నంత మొందకున్నె న్యాయమవని॥ 151

ఉ॥ తాదృ గతథ్యవాక్యనవె తజ్ఞను మోతుబరిన్ గనెంచి యుం
కేదివచించిరన్ నిజమె యీరితమైనదటంచు నమ్మచున్
వాది పురోహితుండగుట వచ్చి ప్రతిష్ఠకులబ్ధమైన వ
స్త్రాదులఁ గోరి యీయమిని వ్యాజ్యము దెచ్చెనటంచు వ్రాయునే॥

క॥ నను నీరీతిఁ బురోహితుఁ
గను భావనచేసి తనదుకలమున కెంతో
పనికల్పన చేసికొనియెఁ
దనయశ మాసూర్యచంద్రతారము గాఁగన్ 153

క॥ ఘటమున్ భిన్నముఁ జేసియొ
పటముం జించియొ మఱొక్కపని యొనరిచియో
పటుమతి ఖ్యాతుఁడు కావలె
నెటులయినంగాని పురుషుఁ డిమ్మహిలోనన్ 154

క॥ కవినగుటె కాక పత్రిక
నవసంవత్సరములాది నడపెడినాపై
నవినీతుల మాటలువిని
రమె వ్రాయుటఁగాదె యీతఁ డిటు నుతికెక్కన్॥ 156

ఆ॥ దాయలైనయట్టి మాయూరియవరజు
లనుటకున్ విచారమంద నేను
న్యాయకర్తయైన యీయన వ్రాఁత కే
చింత యింతగాను జేయవలసె॥ 157

ఁసాక్షి పూజారి-కుమ్మరి-బ్రాహ్మణు లప్పుడప్పుడు బియ్యమునిత్తురనియు నవి మేము వండి గుడిలో నైవేద్యము పెట్టుదుమనియుఁ గొలుపులప్పుడింటింటికిం బోయి బియ్యముగాని యన్నముగాని యడుగుదుమనియు జనులందఱు దేవతకుఁ దమమీఁదఁ గోపమురాకుండుటకై యిత్తురనియుఁ జెప్పెను

సీ॥ విద్వాంసు లెల్ల విశ్వాసమున నాధ్య
లర్పించు భూరివస్త్రాశనములు
మతిమంతు లిష్టపు క్రతువులు పధానముల్
జరిపించి యొసరించు సత్కృతులును
ఆత్మీయపత్రికయందునఁ బ్రచురింపఁ
గాఁబడుచుండు సద్గ్రంథములును
స్వసమార్జితంబౌచుఁ బరిమితంబై యున్న
మాన్యంబులం బండు ధాన్యములును
నస్మదీయదేహయాత్ర కాధారముల్
గాఁగ నిచ్చు లెవరో గ్రామయాజ
కుండనగుచు నెందొ కోరితిఁ బాలన్న
ధర్మనేత నమ్మఁదగునె యకట॥ 158

క॥ న్యాయస్థానమునందున
న్యాయాధిపుఁడగుచునుండి న్యాయవిమర్శల్
చేయఁగఁ బూనినయప్పుడు
న్యాయం బెదొ యెఱుఁగకున్న నవ్వరె ప్రాజ్ఞుల్

సీ॥ ఎవఁడు మద్భ్రాతకు నెంతొకాలమునుండి
పరమశత్రుండయి పరఁగుచుండె
ఎవఁడిప్రతిష్ఠకు నెక్కువసాయమై
ముద్దయిగాఁ జేరె మొట్టమొదట

7వసాక్షి యితరగ్రామస్థుఁడు పశుబలులీయఁబడక బ్రాహ్మణులకూడఁ బూజించు లలితాంబ కొక విశ్వబ్రాహ్మణుఁడు ప్రతిష్ఠచేసినాఁడనియుఁ దద్గ్రామములో నే పశుబలులీయఁబడుచు బ్రాహ్మణులుపూజచేయనటువంటి గంగమ్మయను మఱియొక దేవత గలదనియు బ్రాహ్మణులుకూడ హారతియిచ్చునటువంటి రాములవారి స్తంభమునకు విశ్వబ్రాహ్మణుఁ డర్చకుఁడుగా నున్నాఁడనియుఁ జెప్పెడిని-ఈసాక్షికి బ్రాహ్మణపాటిలోని పార్టీ వైషమ్య మేమియులేదు.

ఎవ్వఁడు కమసాలియిండ్ల సాపడ నేమి
తప్పించుఁ గోర్టులోఁ దగవులాడె
ఎవ్వఁ డెన్నఁడుకూడ నేవైదికులయిండ్లఁ
దిన లేదటనె ద్విజద్వేషమూని
అట్టివానిసాక్ష్య మాపెట్టితలగుష్ట
యీప్రగల్భవాక్కు లాకగంక
గాంచి నమ్మి నన్ను గ్రామయాజకుఁగాఁగ
వ్రాయుటెంతగర్హ్య వర్తనమకట॥ 160

8వసాక్షి యింకొక గ్రామమువాఁడు- లలితాంబప్రతిష్ఠచేసిన విశ్వబ్రాహ్మణుఁ చేతనే మఱియొక ప్రతిష్ఠ జరుపఁబడినట్లు చెప్పుచున్నాఁడు. ఈయన మోతుబరి సర్కారుకు రు 300 లు సిస్తుకట్టును 9వసాక్షి మఱియొక గ్రామమువాఁడు పదిసం॥ లక్రిందట బెజ్జంకి రామయ్యాచార్యులనువిశ్వబ్రాహ్మణుఁడు భోగ్రాయి యనుదేవతకుఁ బ్రతిష్ఠచేసెననియు 9,10 సంవత్సరములు పూజజరిగినతర్వాతఁ దత్ప్రతిష్ఠమహిమ యంతరించినందునఁ దిరిగి యాదేవతకు మాసాబత్తుల సుబ్బయాచారి ప్రతిష్ఠ చేసెననియుఁ జెప్పెడిని. 11వ సాక్షి లలితాంబను ప్రతిష్ఠచేసినవాఁడే ఆయన నావృత్తి విగ్రహముల ప్రతిష్ఠ చేయుటయేయనియు నాతండ్రికూడ నదియవృత్తి నవలంబించెననియు నన్ని దేవులను దేవతలను బ్రహ్మవిష్ణు మహేశ్వరులసహితము నేను బ్రతిష్ఠించుచున్నాననియు నిప్పటికి 50,60 ప్రతిష్ఠలు చేసినాననియుఁ జెప్పెడిని. మొట్టమొదట రాయియేర్పఱచుకొనుటతో నారంభమై యారాతికి దేవతాశక్తి యిచ్చుటతో నంత్యమవునని ప్రతిష్ఠచేయవలసిన విధమును జెప్పుచున్నాఁడు కడుపులోఁ బిండమువృద్ధియగునరీతిగా విగ్రహము యొక్క యవయవములు చేయవలెననియు విగ్రహముచేయుటలోఁగూడఁ బిండమునకవయవములేర్పడుకాల మెంతయో యంతకాలము(అనఁగా 9 నెలలు) పట్టుననియు 7వ నెలలో రాతికిఁ బ్రాణముపోయునటువంటి జీవకళాన్యాసమనుకర్మము జరుపఁబడుననియు గార్గేయాగమము 2వ పుటలోఁ జక్కఁగాఁ జెప్పఁబడిన 12 సంస్కారములు తద్విగ్రహమును గుడిలోస్థాపనచేయుటకుఁబూర్వము జరుపఁబడుననియు నిదిశిల్పులుమాత్రమే చేయవలెననియు నే నాజాతిలోనివాఁడననియుఁ దన్ను నిజముగా బ్రాహ్మణుఁడనియే వాడవలెననియు జనులందఱును దెలియక విశ్వబ్రాహ్మణుఁడని యందురనియు జెప్పెను.

క॥ పరఁగు త్రిగతులయొఱుకను
బుఱ్ఱదెప్పఁడు లేని జోగిపులుల మొదటివాఁ
డరవాయి లేక వేలుపు
దొరయడిగినదానిఁ గూర్చి తొడఁగి యిఁగలనుఁ॥ 126

మ॥ "వినుమా తొల్లిటసామి! యేలుదొరలం బేరెక్కి నాయంబు పెం
పున నిక్కంబెసతంబు వల్కుటను వేల్పుల్ సైతమెన్నంగ నా
గొనముల్ గల్గుటఁ దేజుచే నసముచేఁ గొక్కొక్కుదంటయ్యనాఁ
జను తేజంగలరాయఁడొక్కఁడు హరిశ్చంద్రుండు నా నొప్పెడిన్॥

క॥ నడిమిజగమేలుచుండును
గడుసరి పగపాలిమిత్తి కలువపగతువం
గడమునకు మానికంబై
యడరుఁ బజలపాలి వేల్పుటావని పొగడన్॥ 128

క॥ నెనరుగలవాఁడు నేలం। తను నేలిన తేండ్ల మొదటితాపుగలాఁడే
పునరాపగతుదిజన్నము। నొనరించిన మేటిజరియనోమెడు నేరిన్॥ 129

క॥ బల్లిదుఁడు ప్రితినగొప్పది
చల్లనిచూపులుగలాఁడు నటసటయనుపా
టిల్లి పలుకుచెలి యాతని
కల్లెఱుఁగనట్టివాఁయఁ గాఁపురముండున్॥ 130

క॥ పున్నెపుజన్నెలఁ జేయఁగఁ
దిన్ననయినవారిఁ బ్రోవఁ దిరుగుడెడలిపో
వన్నిక్కము బలుకుటలో
నెన్న హరిశ్చంద్రుఁడొకఁడే యెసఁగును బుడమిన్॥ 131

తే॥ అనుచునిటు పొద్దుకొలపుటా జ్జాడఁ గానె
కాలఁద్రొక్కినపామునాఁ గసలి గాధి
పట్టి యుఱుముకు మార్మ్రోతి వెట్టు సింగ
మట్లు తటుచు నిట్టులనె రచ్చనందు అడల॥ 132

క॥ "జేజేలకొలువులో వెలివో చిమ్మియునిట్లు పలుకఁబోలు నెసఁకున్
రాజులునిత్తె ముబొంకులు జాజారులఁ బెద్దలన్న పల్కులు వితలే॥ 133

శా॥ పాలు న్నెయియుఁ బాచదార పాల సొంపాటొప్ప మత్తిల్లి మే
వేళం గ్రిందునుమీఁదుగానక పజల్ వేగించుదయ్యాలు సా
గేలింబల్కుచు బొంట్లపొత్తుల కెదల్ గీల్కొల్పి బల్ జబ్బులన్
జాలింబొం చెడిజేఁడు లేడ నిజమున్ వాకుచ్చు టేడన్ బళే॥ 134

ఉ॥ పల్కిక లేడ నిక్కముల వేడ నవందగునొకొ కాదొ యున్
జోళినిపడి నీకెదియు జోక్యము లేనిదె ముందువచ్చు క
జ్రాల నెగుళ్లు నెంచకిటు రాఁదగునే మునుముందు పల్కఁగన్
వేలుపుసామికొల్వునను వేదురులే కను వీరలందఱున్॥ 135

ఉ॥ ఈజడదార్లలోనఁ గడునెక్కుఁడువాఁడవొ సిగ్గులేదొ యా
రాజునకొజ్జవౌట నిటు పల్లదముల్ పలుకంగఁజొచ్చితో
గాజులులేవె కాన్కనిడఁగానిట నీదగుపల్కు వీరికిన్
మోజగుఁగాక నాకెప్పుడు మోటుసుమీ తనివొందుమింతటన్॥

ఉ॥ ఏలరె తేండ్లు మున్ బుడమి నెందఱనో ననుఁబోటి యీజడల్
దాలుపులెల్లఁ దెచ్చరె పదంపడి క్రొఁట్టికి నీవొకండవి
వ్వేలుపురచ్చ నొక్కరుని వీఁడిడినై కొనియాడు దట్టినీ
గోలయిఁ కేల, చాలు నైటకోచనినెప్పము నీదుడంబముల్"॥ 137

క॥ అని విశ్వామిత్రుండు పొ
రను బల్కిన వానికాఁక రగులుకొనంగాఁ
బెనుపగతలఁపుననిట్లనెఁ
గనలి పొద్దుకొలపుటొజ్జ కసిదీరంగన్॥ 138

శా॥ చాలుం జూపకుమింక నిచ్చటను విశ్వామిత్ర! నీదాబు మిన్
మూలింబుట్టినజెట్టివద్దనొకొ గంతుల్ వెట్టఁగాఁజూతు నా
మ్రోల్లన్ డంబులు నీకు సాగునె బళే! ముక్కంటికిన్ దొడ్డర్
వేలాకోలముఁ జేయుదే కనలులా వే మోర్వఁగాఁజాలవే॥ 139

చ॥ గరుడికిఁ బిచ్చుకల్ పురుడుగాంచునె ? నిక్కమజన్మమైన యా
దారసరిదెత్తు ముక్కిడుల, దోసముసూ, తోలినుండు రాచపేర్
గరువము నేఁటికింగలదె ? కాంచవొ నాదగుసత్తుమున్ను నీ
యరదముడిగ్గుమింక నిటనందఱిచేఁ దలవంపు లయ్యెడిన్॥ 140

ఉ॥ కుక్క(లుకూయు) జంగమయగొప్పయడంగునె"నిన్నుఁబోలు బల్
ముక్కిడిరొండు దూఱఁ బసపోవు నేతేనికి, నీదునోర్వమిన్
గక్కిటిగాని పండు చెడుకాయయనం గొనువాఁడు గుడ్డియే
యక్కసిజోగి! మిన్నకయ యాదొర దూరుటనీకు బ్రాతియే"॥ 141

కం॥ నావుడువిశ్వామిత్రుం 'డేవగలుగునట్టిపలుకులెసఁగఁగఁగన్నుల్
జేవురిలనిట్లుపలికెను "నో వెన్ దిమ్మరికొలంపుఁగొజ్జా! మొండీ!

శా॥ ఓరిబోడి! యిటేలవాగుదు, తరంబో నీకు నన్నెంచ, నీ
పేరున్ నీవను తెనిసా రెఱుఁగనో, వీరెల్లఁ గ్రొవ్వారలో
యీరెల్గుంబడెనోరు మూయు మలపింకేలా కసల్ పుట్ట నా
కేగా! వేల్పులుమున్ను నీవు నొకలెక్కా మిగ్గిపోరే వెసన్॥ 143

ఉ॥ వింజమునెట్టినొక్కఁడదె వేల్పుదొరన్ మొంఱుఁగన్నులుండఁ ది
ట్టెం జిగి నొందు ప్రామినుకుంతీగెలఁ బ్రాఁకఁగఁజేసె నొండు లో
యంజను కన్నుకన్బఱచె నత్తిగకంటికొకండు వీరలి
ట్లుండఁగ నాదరిన్ మొఱుఁగు దొక్కనిఁబోలుదె ప్రేలెదేలకో॥ 144

ఉ॥ పెద్దవు తెల్విగాఁడవొకొ వీరికి నేమిటనెక్కుడీవు నిన్
దిద్దినవాఁడెవండు, కడుఁదెంపునఁబోరెదు ముజ్జగంబులం
దెద్దడి నిక్కముల్ పలుకు చెప్పు డెటుల్ వినలేదుపోర నీ
వెద్దిమొపల్క నొప్పుదునె యిచ్చటిరచ్చఁగలార లొప్పినన్॥ 145

తే॥ ఒకటఁ దాఁబట్టుచెవులపిల్లికినిమూఁడు
కాళులనునట్లు తానున్న ప్రోలెవేల్పు
వీడు తావలచిన నంగ వెలఁదె యచ్చ
రనెడురీతిని నీవిట్టులనఁగ లెస్సె"॥ 146

కం॥ అనుటయు విశ్వామిత్రుని
గనుగొని రోసంబు హెచ్చఁగను గైకొని యి
ట్లనుఁ బ్రొద్దుకాలపుటొజ్జ యె
దనుగలపట్టింపు హెచ్చఁ దనుఁ గలు చలమున్। 147
మ॥ "తనుదానెంచుట యొడ్లదూఱుటయు బల్త ప్పైన సొం తీడ నం
దును నీ నా పెనుసత్తు కల్వపగయున్ గుండప్పయూవాఁడు పం
పినపాముం దగవర్లు సాకిరులు నైనిల్వంగఁ దీ ర్పిజెబ
మ్మ, నినుం బల్కఁగఁబంపిరే యడఁచిరే మాఱాడ నీకేటికిన్। 148
కం॥ ఈబలురచ్చనడుగఁబడి। జాబిచ్చితిదాననీకుసలుపది యేలా
గూబకుఁబగలువగైన। ట్లీబరియాలపురువట్టు లేలయఱతువా॥ 149
కం॥ చాలవిరియు వెన్నెల నెల
దాలుపు వేగంటియెన్గు డంబమడంచన్
జాలినకీరితిగలిగిన
నేలయొడయఁ డతనినెన్న నేరమె యిచటన్॥ 150
ఉ॥ దిట్టరి లోనిమార్తుర నెదిర్చిననేర్పరి నాయ మెప్పుడున్
మట్టఁడు కల్లలాడఁడు గొనంబుల మేలిమి యొడ్లమేలిమిన్
మట్టిగనెంచువాఁ డతనిమాదిరి యేలికలున్నవారె యి
ప్పట్టున వానిదూఱుటలు బ్రాతియె మిన్నకయుండనేరవే। 151
కం॥ కలనైన మఱచియైనను
దలఁకియయినఁ గేలినైనఁ దడఁబడియైనన్
బళిర! హరిశ్చంద్రుఁడు గ
ల్లలువలుకునె యేల కాఱులన్ నుడువుదువో॥ 152
కం॥ తల్లులు పెరమగువలు చెలు
లెల్లరు, నిక్కంబెజన్నె, యీసుకిరుకపా
టెల్లి యతని పొగడిక యిటఁ।
జెల్లదె, నీ కేమికీడు చేకురెఁ జెపుమా॥ 153

క॥ ఈవరుసను నేనెక్కటి। యీవృక్కటియీసుఁజెందియేరాండ్రివలెన్
గావరపుమాటలాడిన। లావేమిటి? నాదుపల్కులన్ వినుకడఁకన్॥

శా॥ మున్నీర్లింకినఁ జుక్కలూడిపడినన్ ముక్కంటివాలోటమిన్
గొన్నన్ శేదార పౌర్ధ్రు తిర్గుటలు గొంకుంబొందినన్ నీటిచూ
లెన్నం జల్లగనైన మిన్నువడినన్ నీవెంత గాఱించినన్
। జన్నిందూలినవేళనైనను హరిశ్చంద్రుండు బొంకాడు నే”॥ 155

తే॥ సందియంబింత లేక యీచక్కిఁ బ్రొద్దు
కొలపుటాజ్ఞ యనంగఁ బేరలుక వాడమి
కన్నులను నిప్పులొలుకంగఁ గసిమసంగు
। జముఁడునా గాధికొడు కనసాగె నిట్లు॥ 156

క॥ “ఓరీ! నీపలుకుల జే। జేరాయఁడుజోగిగములుఁ జెలగిరిచాలన్॥
వారాపిడి నొందితి వ। య్యో! రాపడు మెంతయలసితో నెమ్మదిగాన్

క॥ ఆదార నిక్కపుఁగడిమియు
। నీదావాచటపు నెఱుఁగ నెమ్మిగలిగె నీ
వేదాడనఁ గోదాడని
యేఁదెలుపఁగ నేమివచ్చు నిదివిను కడఁకన్॥ 158

ఉ॥ పంతముఁబట్టి బీరమును బాపి నెగుళ్ళను బొందఁజేసి యొ
ప్పింతయు లేక కానఁబడియేగియు నాలిని బట్టిఁ బాయఁ గొం
డంతలు పెంచి చంద్రమతి యన్నువసామిని బొంకఁజేతు నే
ముంతువొ చెప్పు పన్నిదము, న్లొట్టటు చేయకయున్న నిల్వుమీ॥

క॥ ఇచ్చట జరిగినదంతయు
। నచ్చుగనీవతని మ్రోల నాడి దిటవు పెం
పెచ్చగఁ జేసిన నాతని
కిచ్చుటికను బొంకఁజేతు నేమోడెదవొ”॥ 160

క॥ అని విశ్వామిత్రుఁడు వ
। క్కిన నపుడు వసిష్ఠుఁడనియెఁ గేర్చుచు, “ నేనా

తని దిటముఁ జేయ నేటికి
మను నల్వ యొనర్చె వానిఁ బొంకనిదొరగాన్ ॥ 161

తే॥ పూవువుట్టినతోడనే తావివుట్టు
మానికము వుట్ట జిగి దానితోనె వుట్టు
వేడి యగ్గికిఁ జలి నీటి కీడఁ గలిగె
నతఁడు వుట్టఁగ నిజపుఁ బల్కు వుడుపుట్టె॥ 162

క॥ ఎంతయొ యాతని ద్రిచ్చియు
సుంతయుఁ బొంకాడనట్టి సొంపెఱుఁగక నే
నింత చొఱవ నెదురుకొనఁగ
గంత కనులఁ గట్టికొనెడి గడి వేదుఱు నే॥ 163

మ॥ వనటం బొందఁగఁ జేసి తాల్మి నుడిపోవన్ గాఱియల్ వెట్టి నీ
వును నీ బోలెడి వేలుజోగులును వేల్పుల్గూడి పంతంబు గై
కొనినన్ నిక్కము వల్కు నాతఁడనుచోఁ గొంకేమియున్ లేదు నేఁ
జనగట్టున్ విడనాడి యొక్కెడ హరిశ్చంద్రుండు బొంకాడినన్ ॥ 164

ఉ॥ బాపలకున్న నేమములఁ బాసియు జందెము ద్రెంచి వైచి పై
నోపని కంపుపూఁతనిడి యోగుగఁ జూపులు లీవు నవ్వ నా
దాపున కేరురా వెఱవ దక్కినపుం దెసవట్టిపోదు నా
యేపుదొలంగ గాడిదెపయింబడి మోమున నల్పుబూసియున్"॥

ఉ॥ పొద్దుకాలంపుటొజ్జటులఁ బోడిమి నొట్టును బెట్టి పల్కఁగా
గద్దన లేచి "పందెమిదె రచ్చఁ గలారలు సాకిరుల్ చుఁడీ
సుద్దులు వేయు నేల పెరవొప్పులుగావు వినుం" డటంచు వీ
బిద్దలుగాఁగ నార్చి కడునాడిమి గాధికొమారుఁ డిట్లనున్ ॥ 166

తే॥ "వాసిఁబడఁ ద్రోసి తాల్మి వోఁ జేసి నాదు
కాఁకయనునగ్గి కాతని గట్టెఁ జేసి
కట్టుదప్పించి నొప్పించి తిట్టి మొట్టి
కనలి యాతని బొంకింతుఁ, గానినాఁడు 167

మ॥ ఇగపుంగొండను సత్త్రిసామికయి నే. నెన్నేండ్లో నీ ర్వెన్నుచూ
లగుటిండింబొనరించినట్టి తబవుం దాసత్త్రిసామిచ్చి మే
ల్మిగ రెండేడులవేలయేండ్లు బువినేలింతుం బయిక్ మిన్నుప్రో
ల్మగఁదుండంగలగద్దెసామువయి నేలం జేతుఁ బెక్కేండ్లిటక్ "॥ 168

క॥ ఇటులా ఖరుప్రరాజోగులు
పెటపెటమని పండ్లుకొఱికి వేడిమి నుల్లో
క్కటనొకరికొకరు నుడువుచు
నటసింగములో క్రొవ్వులులో యన నార్చుతఁగ్॥ 169

మ॥ దెసలం గారులుప్రమ్రొగ్గ నేల దిరిగెం దేజుక్ వడింబాసెఁ బ్రొ
ద్దుసురుల్ దప్పెను నేలమోపరులు పాద్దుల్ దప్పె సంద్రింబు లా
కసమత్త్రాడెను వార్తిలె రిక్క లడలంగావిచెఁ బెన్గాలి వె
క్కసమొందెం దెరగంటిమూకల పలునిక్కట్లబ్బె వస్రంబుగక్ ॥170

క॥ గడగడవడణకుచునప్పుడ
యొడలిం గనులున్న మేటి మొనకైదవఁను గో
ల్పడి వెఱఁగందుచుఁ గుందుచు
బెడిదపు టడలోదవ విడిచెఁ బేరోలగమున్॥ 171

సీ॥ ఒకరుపోయిన త్రోవ నొకరుపట్టక కొల్వు
విడచిపోయెడి పెద్దపెద్దవారు
జడలుజీరాడ ప్రముక్కిడులునా మిఱ్ఱ వ్రాప్రు
ధగులఁగా నేగెడి తబిసివారు
చూడ్కి క్రిందనిగిడ్చి సొంపేది నద్దెసల్
వేదురులైపోవు వేగువారు
వీణెల బురకాలు వేయకే మెడఁబెట్టి
పదపదమనియేగు పాటవారు
కత్తి నోఱవేయకయె పోవు గరిడివారు
గజ్జవిప్పకె చను నాటకత్తెవారు

మచ్చుమాసినవడి నేగురచ్చవారు
నిటులఁ బేరోలగంబు పెంపేదిపఱచె॥ 192

సీ॥ ఎట్టిచేటొదవునో యే వేల్పులోమాని
సులొక స్తి నొంద్రిని కలఁగువారు
మొఖలుకౌ తుండి ఝమ్మోయినూరకుంట త
ప్పని కుందునెదత్రోడ నరుగువారు
అతఁడనఁ గాల్ద్రిప్పు నకట జగమునే స్తి
తఱచఁగానని వేళ్లువిఱచువారు
పొద్దుకాలంపుఁగా జద్దరా గిల్లి క
య్యముదెచ్చెనని దూఱి యడలువారు
కొలువులోనుండిపోవుచు గొణుగువారు
గొణుగువారిని నీకేమిఁయ నెడివారు
ననిన మఱియెటువచ్చునో యనెడువారు
నగుచునిటు చెల్ల చెదరయ్యె నచటిరచ్చ॥ 193

సీ॥ తేఁడిట్టులడుగంగఁ గూడ దడిగె నేని
యుఱకుంట మేలను చుండువారు
తప్పొయొప్పొయనఁ దరియక పలుపోక
లలవాటుబాపల కనెడువారు
ఆజడదార్లిర్వ్య రదారీతిఁబోరుచోఁ
గ్రొత్తేమి లేదనుకొనెడువారు
అరయహరిశ్చంద్రుఁడనుతేని కిఁకమీఁద
చెడుగొ మంచియొయని యడలువారు
నిక్కమనుమాట నేలపైనె యనువారు.
ఉండకుండిన బువి కుఁంగదో యనువారు
అరయఁ దరమానె దానియాన నెడిసారు
ఇట్లొకరికొక రనుచుఁ గొల్వెల్లఁబాసె॥ 194

చస్వాయచారణాయ" అను యజుర్వేదమంత్రమును వ్రాసి స్త్రీశూ
ద్రులు వేదములుచదువవచ్చునని సిద్ధాంతముచేసియుండలేదా? మేమేకాదు
ఈవిషయమై వై నారాయణమూర్తిగారను ఋషియొకయార్యధర్మో
పదేశకులు. "ఈశ్వరరహస్యసారము" అనుగ్రంథమునందు స్త్రీశూ
ద్రాధ్యయనవిధిని విపులముగా వ్రాసియున్నారు. మీరదిచదువలేదా?
అని యడుగుదురు. బుద్ధి. బుద్ధి. మీగురులుమీరుప్రమాణముగాఁగై
కొన్న "యథేమాంవాచం" అనుదానిలో స్త్రీశూద్రులచే వేదములు
చదివించుమనుమాట మనముకంచుకాఁగడాలువేసివెదకినను గానవచ్చు
టలేదుకాని మీగురులు (సత్యా॥ 25 పుటలో) వ్రాసిన సుశ్రుత
సూత్రస్థానసూత్రముమాత్రము ద్విజబాలుర కుపనయనముచేసినతరు
వాత వేదాధ్యయననిమిత్తము గురుకులవాసమునకుఁ బోవలెనని విధిం
చుచున్నదికదా? అనియడుగుదము. మనమూర్తిగారీమాట నంగీకరిం
పకతప్పదు. కాన నంగీకరింతురు. ఆవెంటనే యనుపనీతులగు ద్విజ
పుత్రులకు వేదములుచెప్పవచ్చునా? అని యడుగుదము. చెప్పఁగూడ
దని మూర్తిగారు ప్రత్యుత్తరమీయక తీరదు. ఆవెంటనే యనుపనీ
తులగు ద్విజ (బ్రాహ్మణక్షత్రియవైశ్య) బాలురకే వేదాధ్యయనాధి
కారములేనప్పు డుపనయనసంస్కారమే లేని స్త్రీశూద్రులకు భృత్యు
లకు నతిశూద్రులకు వేదాధ్యయనాధికార మెక్కడినుండివచ్చినదని
తలంచితిరి? స్త్రీశూద్రులు వేదములుచదువవచ్చునుగాని యావేదము
లలోఁ జెప్పఁబడిన యుపనయనసంస్కారమున కర్హులుగారా? ఒకవేళ
మూర్తిగా రదివఱకార్యధర్మోపదేశకులైన వై నారాయణమూర్తి
గారిని బురికొలుపుకొని "స్త్రీశూద్రోపనయనవిధి" యనుపేర గ్రంథ
ములురచించియుండిరా? ఇదివఱకు రచించకపోయినను నిప్పుడు రచన
కుఁగడంగుదురా? కడంగుదురేని శూద్రుల కుపనయనముచేయుట తగ
దని శ్రీస్వామివారు "అతనికి (శూద్రునకు) ఉపనయనము చేయగూ
డదు. అని యనేకాచార్యులయొక్క మతము" అని తెగఁబెట్టివ్రాసి

యున్నారుకాదా? ఈదయానందులవారిమత మార్యమతమా? అనా ర్యమతమా? అనార్యమతమైనట్లు మనమూర్తిగా రంగీకరింపరని మాకు గట్టినమ్మకముకలదు. తమగురుల దార్యమతమైనప్పుడు వారు శూద్రుల కుపనయనము చేయఁగూడదని వ్రాసియుండఁగా నిపుడు మూర్తిగారు మిత్రయుతులయి "స్త్రీశూద్రోపనయనవిధి" నామకగ్రంథ ముఖముల ననార్యధర్మోపదేశముల నెట్లుకావింతురు? కావించి యనార్యనారాయణమూర్తిగారనిపించుకొందురా? అనిపించుకొనరు కాన నీవిమర్శముచదివి మానారాయణమూర్తిగారు వర్ణము జన్మాశ్రయముకాని గుణకర్మాశ్రయముకాదని బాగుగ్రగహించుటకై సుశ్రుత శారీరస్థానమునుండి రెండుప్రమాణములను జూపి యీవిషయ మింతటితోఁ గట్టిపెట్టి యితరవిషయమునుగూర్చి చర్చింపఁబోయెదము. (చూడుము సుశ్రుతశారీర॥ అ॥ 10) "శక్తిమంతం చైనం జ్ఞాత్వా యథాహంవర్ణ విద్యాం గ్రాహయేత్" ఇందులకు ముందు హిందీభాషానువాదమును వ్రాసి పిదపఁ దెలుఁగర్థము నిచ్చెదము. "జబ్ బాలకకీ అవస్థాఘః వర్ష కీహోజాయ్ తబ్ ఇసే శక్తిమాన్ జానకర్ (అర్థాత్ నిర్బలరుగ్ణతోనహీహై ఐసావిచారకర్) వర్ణకేఅనుసార్ బ్రాహ్మణ హోతో బ్రహ్మవిద్యా వేద క్షత్రియహోతో ధనుర్విద్యా వైశ్య హోతో వ్యాపారవిద్యా శూద్రహోతో శిల్ప అథవా సమయాను కూల జైసీ విద్యా ఉనకేకులమే ప్రవృత్తహో, వైసీవిద్యా పఢానా ఆరంభకరే" అనఁగా నెపుడు బాలున కాఱువత్సరముల ప్రాయము వచ్చునో యపుడతనిని శక్తివంతునిగాఁ దెలిసికొని (దుర్బలరోగవిహీనునిగాఁ దెలిసికొని) వర్ణానుసారముగా, ననఁగా నాబాలుఁడు బ్రాహ్మణ పుత్రుఁడై యున్నయెడ బ్రహ్మ(వేద) విద్యను క్షత్రియపుత్రుఁడైన ధనుర్విద్యను వైశ్యబాలుఁడైయున్న వ్యాపారవిద్యను శూద్రబాలుడైన శిల్పము లేకున్న నాకాలానుకూలమయి యాకులప్రవృత్తమైయున్న విద్యను జదివించుట కారంభించవలెను. అని యర్థము. ఇందా

ఏండ్ల బాలునికే వర్ణానుసారముగా విద్యాధ్యయనముగావించుమని చెప్పి యుండుటచే వర్ణములుజన్మమువలన నేర్పడునవికాని గుణకర్మలనుబట్టి విభాగింపఁదగినవి కావని యీదానివలనఁ దేలినది. ఇంతియె కాదు. ఇంతకంటెను సూక్ష్మాంశము మఱియొకటికలదు. అది వర్ణము జన్మాశ్రయమైనదని నిరూపించును జూఁడుడు. (సుశ్రుతశారీర-అ 10) మనకు బాలురుపుట్టినపిదపఁ బదియవనాఁడు నామకరణముగావించి యనంతరము యోగ్యయగుధాత్రి (దాయి) ని నిర్ణయించుటకు దెలిపి యున్నది. “తతో యథావర్ణధాత్రీ ముపేయాత్” ఇందులకు డల్లన సంస్కృతవ్యాఖ్య- “యథావర్ణమితి బ్రాహ్మణస్య బ్రాహ్మణీం క్షత్రియస్య క్షత్రియామిత్యాది- పిదప” అన్యేతు యథా వర్ణాం మాతృసదృశాం బాలస్య వర్ణసదృశాంవా ఇత్యాహుః” ఇందులకు హిందీభాషానువాదము “ఇసకె అనంతర అపనేవర్ణకేఅనుసార (జైసె బ్రాహ్మణకో బ్రాహ్మణీ, క్షత్రియకో క్షత్రియా వైశ్యకో వైశ్యా శూద్రకో శూద్రా ధాయ్ బాలకకో దూధపిలానెవాలీ నియతకరనీ చాహీయె” అనఁగా నామకరణానంతరము వర్ణానుసారముగా (బ్రాహ్మణబాలునికి బ్రాహ్మణస్త్రీని క్షత్రియబాలునికి క్షత్రియస్త్రీని వైశ్యబాలునికి వైశ్యస్త్రీని శూద్రబాలునికి శూద్రస్త్రీని బాలిచ్చెడిధాత్రి (దాయి)ని నిర్ణయించవలెను. అని యర్థము. ఇంతియెకాక యాధాత్రికి మఱికొన్ని లక్షణములుగూడ నుండవలెనని చెప్పి యిందులకు విరుద్ధమైనధాత్రి నేర్పఱచినయెడ నాపై యాబాలునికి మృత్యుదేవతయనికూడసుశ్రుతము చెప్పియున్నది. పుట్టిన పదియవనాఁడా బాలుఁడు జన్మనుబట్టి బ్రాహ్మణుఁడు లేక క్షత్రియుఁడు లోనగువాఁడు కానియెడల వానిజాతికి సమానమగుజాతి ధాత్రిని నియమింపవలెననియు వ్యతిరేకముగానొనర్చిన నాబాలుని కాధాత్రి మృత్యుదేవతయగుననియు సుశ్రుతము దెలిపియుండుటచే వర్ణములు జన్మమువలనవచ్చునవికాని గుణకర్మలనుబట్టి విభాగింపఁదగినవికావని సుశ్రుతము

సిద్ధాంతముచేసినట్లు చెప్పుటకు సందేహింపవలెనా? వలదు. వేదశాస్త్రములన్నియు నిట్లుచెప్పియుండుటచేతనే నిఘంటుకర్తలుకూడ వర్ణములు బ్రహ్మముఖాదులవలనఁ బుట్టినట్లు చెప్పియున్నవారు.

నిఘంటువులు వర్ణవిభాగము

నేవిధముగాఁ గాథించియున్నవో కొంచెము విచారించి పిదప మూర్తిగారి యుక్తివాదము విమర్శింపఁబోయెదము. సకలశబ్దార్థశాసనుఁడగు నమరసింహుఁడు బ్రహ్మవర్గాదిని "ద్విజాత్యగ్రజన్మభూదేవబాడబాః" అనువచనమున "బ్రాహ్మణున కగ్రజన్ముఁ" డను నామమును, క్షత్రియవర్గాదిని "మూర్ధాభిషిక్తో రాజన్యో బాహుజః క్షత్రియో విరాట్" అనువాక్యమున క్షత్రియునకు బాహుజుఁడనుపేరును, వైశ్యవర్గాదిని "ఊరవ్యా ఊరుజా ఆర్యా వైశ్యా భూమిస్పృశో విశః" అనువచనమున వైశ్యునకు "ఊరవ్యుఁడు" "ఊరుజుఁడు" అను నభిధేయములను, శూద్రవర్గాదిని "శూద్రా శ్చావరవర్ణాశ్చ వృషలాశ్చ జఘన్యజాః" అనువాక్యమున శూద్రునకు "జఘన్యజుఁడు" అనునామము నొసంగియున్నవాఁడు, ఈనాలుగు నామములకుఁ గ్రమముగా నీక్రిందివిధమున గురుబాలప్రబోధికను వ్యుత్పత్త్యర్థము లీఁబడియున్నవి.

బ్రహ్మణో ముఖే అగ్రే జన్మాస్యేతి అగ్రజన్మా. బ్రహ్మయొక్క ముఖమందు మొదటిజన్మకలవాఁడు, బ్రహ్మణః బాహ్వోర్జాతః బాహుజః బ్రహ్మయొక్క బాహువులవలనబుట్టినవాఁడు, బ్రహ్మణః ఊర్వోర్భవా ఊరవ్యాః = ఊర్వోర్జాతా ఊరుజాః, = బ్రహ్మదేవునితొడలవలనఁబుట్టినవారుగనుక నూరవ్యులు, ఊరుజులు. బ్రహ్మణః జఘన్యాంగే జాతాః జఘన్యజాః = బ్రహ్మయొక్క జఘన్యాంగ(పాద)ములందుఁబుట్టినవారు అను వ్యుత్పత్త్యర్థము లీయఁబడియున్నవి. ఇట్లు మహర్షులును స్వభాషాపండితులును జెప్పియుండుటంబట్టి యేబ్రౌను దొరగారు తమనిఘంటువునందు 580 వపుట నగ్రజన్ముఁడు= A Brahmin. ఊరుజుఁడు= Shop-keeper కోమటి. జఘన్యజుఁడు= Low born. శూద్రుఁడు అని వ్రాసియున్నవారు

తే॥ ఇట్లు సర్వంబు బ్రహ్మమై యెసఁగునట్టి
ఈయుపాసనగావించి యెవ్వఁడేని
ధ్యానయజ్ఞంబు సేయు నమ్మానవుండు
నైశ్వరజ్ఞానముఁ జెందు ననఘులార ॥ 73
తే॥ కోటికోటిమహాకల్పకోటినైన
ధ్యానయజ్ఞప్రభావంబు మానులార
తెలుపశక్యంబె నాచేతఁ దెలివి నాకు
నధికులౌ వారిచేనైన నరసిచూడ॥ 74
క॥ ధ్యానాభిధానయజ్ఞము। మానిమహాము క్తికొఱకుమహియత్నంబుల్
బూనియొనర్చెడివారలు। పూనిక శబ్దంబు నేత్రముల వినువారల్॥
క॥ వేదోక్తములగు హయ మేధాదిమహాయజ్ఞసమితియైనను ధరణిన్
బోధిదగదీనికళాంశము। తాదరియఁగ లేదు దలఁపఁదాత్పర్యమునన్॥
తే॥ ధ్యానయజ్ఞంబు గావించుమానవుండు
శివుఁడెయగుటను వేదొండు చెప్పకెట్లు
వానికెపుడుఁబ్రసాదంబు పూని సేయు
దురు శివుండును గిరిజ సంతోషమునను॥ 77
మ॥ బహువిస్తారము చెప్పనేలయిటు సర్వంబున్ విడంబించి న
స్పృహ నేఁజెప్పితి మీరలీమఖము సంప్రీతిన్ వినిశ్చింపుఁడై
బహుమానస్థితిఁ జేయుఁడి శ్రుతిమతప్రారంభదీక్షావిధుల్
సహజంబుల్ తగ మీకుఁ దాపసులుమీసామ్యంబుగా రెవ్వరున్"
వ॥ అనిసూతుండు మరలనిట్లనియె. 79

జ్ఞానయజ్ఞము.

తే॥ జ్ఞానయజ్ఞప్రభావంబు మానులార!
విశదముగమీకుఁ జెప్పెద వినుఁడు వేడ్క
వేదములయందు స్మృతులందు వెదకిచూడ
ఇట్టియజ్ఞంబుగల్గ దింకేమిచెప్ప॥ 80

సీ॥ వేదాంతవిజ్ఞానవిదులచే జ్ఞానంబు
బహువిధంబులు గాఁగఁ బలుకఁబడును
పరమాత్ముఁడగుశంభు భవ్యస్వరూపమె
యేకమౌ విజ్ఞాన మెంచిచూడ
ఆశివరూపమె యాదిమాయాశక్తి
యది కార్యరూపమై యమితభేద
మున బహుత్వముగాంచెఁ, బురహరుజడశక్తి
మాయచేసంబద్ధ మైనయంత
యీశవిజ్ఞానరూపమై యీజగన్ని
యామకత్వముగాంచె, నయ్యభవుశక్తి
కొగి నవిద్యను సంబంధము గలుగంగ
జీవసంజ్ఞితజ్ఞానమై చెన్నుమిగిలె॥ 81

వ॥ మఱియు జీవసంజ్ఞితంబైనవిజ్ఞానంబును నర్థప్రతీతులచే ముఖ్యంబై రెండువిధంబులైయుండు, నం దవిద్యాబద్ధవిజ్ఞానం బర్థతో ముఖ్యంబగు, స్థూలసూక్ష్మశరీరావచ్ఛిన్నంబు ప్రతీతిజ్ఞానంబు, విషయాకారవృత్త్యాశ్రయంబైనచిత్తంబె జీవరూపప్రకాశంబౌను, జ్ఞాతృత్వహేతువై చిత్తంబు జీవునకు సుఖదుఃఖాదికారణంబయ్యె, నిట్టిచిత్తంబె కాలకర్మవిపాకంబువలనఁ బ్రమాణజ్ఞాన భ్రాంతిజ్ఞాన సందేహజ్ఞానరూపంబై బహువిధంబయ్యె, నదుష్టకారణోత్పన్నవిజ్ఞానంబు ప్రమాణంబు, దుష్టకారణోత్పన్నవిజ్ఞానంబు భ్రాంతిజ్ఞానంబు, కోటిద్వయావలంబనంబు సందేహజ్ఞానంబు, నిదియ సత్యంబని నిరూఢంబైన యది నిశ్చయజ్ఞానంబని తత్త్వజ్ఞులు పలుకుదురు. దీనితోడంగూడిన జ్ఞానంబె ప్రమాణజ్ఞానంబని నాచేతఁ బలుకంబడియె, నీప్రమాణజ్ఞాన సామగ్రి లాఱువిధంబు, లందు యోగ్యానుపలబ్ధిజన్యం బభావజ్ఞానం బితరంబులు భావజ్ఞానంబు లింద్రియోత్పన్నవిజ్ఞానంబు ప్రత్యక్షంబు, వ్యాప్తిజన్యజ్ఞానం బనుమానంబు, సాదృశ్యహేతుజం బుపమానం,

బనుపపత్తిజం బర్థాపత్తియగుఁ, దాత్పర్యోపేత శబ్దార్థజ్ఞానంబు శాబ్దంబగు, శాబ్దంబును నక్షరపదవాక్యరూపంబుగాఁ ద్రివిధంబై యుండుఁ, గొన్నియర్థంబుల కక్షరంబె వాచకంబౌను, గొన్నియర్థంబులకు వాచకంబుపదంబగుఁ, గొన్నియర్థంబులకు వాక్యంబు వాచకంబగు, నేకాక్షరపదంబులుకొన్నియు ననేకాక్షరపదంబులు కొన్నియు, నీపదసముదాయంబు వాచకంబగు, నావాక్యంబు ప్రధానంబన గుణభూతంబన ద్వివిధంబగు, నందుఁ బ్రధానంబు మహావాక్యంబు, గుణభూతం బవాంతరసంజ్ఞికంబగు, నర్థవివక్షయందు నీరెండు నొక్కటియయగుఁ, బదంబులు శక్తిచేత స్వార్థంబులకు వాచకంబులగు, వాక్యంబులు తాత్పర్యంబువలన స్వార్థబోధకంబులగుఁ, దాత్పర్యంబును, మహాతాత్పర్యం బవాంతరతాత్పర్యంబన ద్వివిధంబగు, నందుఁ గొన్నివాక్యంబులు విధినిషేధసిద్ధార్థరూపంబులై యుండు, నందు, విధినిషేధంబులు కర్తవ్యవిషయంబులు, సిద్ధార్థబోధకవాక్యంబు లౌకికవైదిక (భేదముచే) ద్వివిధం, బందు నొక్కటి ప్రాప్తప్రాప్తిపరం, బొక్కటి నివృత్తదోష నివర్తకంబగు, వక్తవ్యవిషయంబు వాక్యంబు. ప్రత్యక్షాదిప్రమాణంబులైదును బరాగర్థైకనిష్ఠంబులగుట ననాత్మవిషయంబులు, కేవలపరాగర్థైకనిష్ఠంబగు ప్రత్యక్కగుటం బ్రత్యక్షపూర్వంబులైన యఖిలప్రమాణంబులచేత నఖిలజంతువులచేఁ బ్రత్యగ్భూతుండగుశివుం డవేద్యుండగుఁ, బరాచీనంబగు సర్వంబు ననాత్మయగుటం జేసి ప్రత్యగాత్మయగుశివుండు పరాగర్థంబుగాఁడు, సిద్ధార్థబోధకంబగు లౌకికవాక్యం బనాత్మవిషయంబగుట దానశివుండు తెలియంబడఁడు, శ్రుతిపూర్వకంబైన సిద్ధార్థబోధకలౌకికవాక్యంబు ప్రత్యగ్రూపియగు శివునియందుఁ బ్రమాణంబగుఁ, బ్రత్యగ్బ్రహ్మైకతాత్మకముగు వేదాంతమహావాక్యంబు భూమానందశివప్రాప్తిసాధనంబగు. నవియ భ్రాంతిసిద్ధసంసార నివర్తకం, బాత్మ స్వభావబద్ధుండైన జన్మాంతరశతంబులకైన ముక్తుండుగాఁడు, దేనికెయ్యది

స్వధర్మంబగు నది ధర్మితోఁడంగూడ నాశంబునొందు, నాత్మ కొక
ప్పుడు నాశంబులే దనాత్మలగు ఘటాదులకు నాశంబుగల్గు, నాత్మ
భేదబ్రహ్మభేదంబు లుపాధివశంబునఁగాని వాస్తవంబుగాఁ గలుగనేరవు
ఘటాద్యుపాధిసంపర్కంబున(నగు)నాకాశభేదంబుఁబోలికల్గుజద్రూపంబు
వలన(నే భేదంబుగాని)మహేశ్వరుఁడొక్కండెయని వేదాంతంబులుతాత్ప
ర్యంబునఁ బలుకుఁ, జత్తునకు భేదంబు లేదు, చేత్యరూపంబుచేనైనభేదం
బు చేత్యంబునకేకాని చిత్స్వరూపంబునకులే, దాత్మభూతుండైన శివుం
డు సాక్షాచ్చిన్మాత్రజ్యోతియగు, ఘటాదిచేత్యంబుల కనాత్మత్వంబు
సిద్ధంబైయుండుఁ, గొంద ఱయ్యాత్మకు స్వాశోభేదంబుఁ బలుకుదు,
రయ్యాత్మభేదంబునకు సాధనం బసంగతంబు, భేదసాక్షియు నాత్మయు
నగు శివుం డెట్లుభిన్నుండగు, నట్లగుట నాత్మభేదంబు భ్రాంతిసిద్ధంబె
కాని యధార్థంబుకా, దేకంబైన యాకాశంబునకు భేదంబు భ్రాం
తిజన్యంబెయగు, లోకంబునం దేవస్తువున కేగుణంబు (స్వతస్సిద్ధంబో
యదిగాక యన్యం బన్యోపాధికల్పితం) బద్వితీయుండైన పరాత్మకు
భేదంబు భ్రాంతికల్పితంబు, ఘటాదిభేదంబును వ్యవహారంబునకేకాని
పరమార్థంబునలేదు, శ్రుతి "యేకమేవాద్వితీయం" బనిపల్కు, మా
యామాత్రంబింతయు నేకత్వంబునఁజూచువారికి శోకమోహంబులు
లేవు, "ద్వితీయాద్వైభయం" బని శ్రుతిపలుకుఁ, దర్కప్రమాణం
బులచేత నద్వైక్యంబె నిశ్చితంబగు, విద్వాంసుల యనుభవం బిట్టిద,
యిది మహావాక్యంబుచే నెవ్వరెఱుంగుదురు వారు ప్రబోధముచేత స్వ
ప్నంబువలననుంబోలె సంసారంబువలన విముక్తులగుదురు, భేదదర్శనం
బుచే ముక్తిగోరువారు ఘోరసంసారంబునం గూలెద, రిది సత్యంబు,
సర్వభూతంబుల నాత్మయందు నాత్మను సర్వభూతంబులయందును
జూచువాఁడు ముక్తుండగు, సందియంబులే, దీయద్వైతజ్ఞా
నంబున ననేకులు ముక్తులయిరి. దీనిసమానం బెందును లేదు.
ద్వైతజ్ఞానంబున ముక్తిగోరువాగుఘోరసంసారసర్పదష్టులు, సందియం

ఆయుర్వేదడాక్టర్ ఆర్. హనుమచ్ఛాస్త్రి,

యస్. కే. ఏ. యస్.

వారిచేత తయారుచేయబడిన ప్రసిద్ధములగు ఆయుర్వేదౌషధములు.

ఆయుర్వేదాశ్రమం, గుంటూరు.

నెం 1 రు

మహాభల్లాతకీలేహము.

(1) ఇదిసకలచర్మవ్యాధులనుబోగొట్టును. (అనగా) శ్వేతకుష్ఠు, బొల్లు, శరీరమందచ్చటచ్చటగలుగుపొడలు, సర్వవిధములగు కుష్ఠులు; (2) పలువిధములగు సవామేహములు, జీర్ణించిన తెలుపు, పసుపు, యెరుపు, మొదలగు సుఖసంకట వ్యాధులు, చాలాకాలమునుంచి వుండు గజ్జిమొదలగునవి (3) అన్నివిధములగు మూలవ్యాధులు, మలబద్ధము, అజీర్ణము, జంతువులుబడుట, కీళ్లవాతము, మడిమెశూలలు, మోకాళ్లుగిలకలు మొదలగు సంధులయందలిశూలలు, పాండురోగము, ఉబ్బసము, దగ్గు, యీవ్యాధులనన్నిటిని నివారింపజేయును. (4) మరియునిది ఆరోగ్యవంతులకు జీర్ణశక్తినివృద్ధిజేసి, శరీరమునకు మంచి పుష్టిని కాంతిని గలుగజేయును. అమోఘమగు ఔషధము, వెలసులభము. ఫలమధికము. శేరు 1 కి రు 4-0-0

శే 3 కి రు 10-0-0

నెం 2 రు

నారాయణతైలము.

ఇదిపక్షవాతములు, ఏకాంగవాతములు, అర్దితము, కీళ్లనొప్పులు, వణకులు, చచ్చువాతములు, వీట్లయందు మర్దించిన-చోనివారింపజేయును. సమస్తములగు వాతరోగములయందిది అమోఘమగు నౌషధము. వెల 6 ఔ సీసా 1 కి రు 2-0-0 3 సీసాలకు 5-0-0

నెం 3 రు

వాజీకరణము.

అన్నివిధములగు శుక్రదోషముల బోనణచి, శుక్రమును బలపరచి, వృద్ధిజేసి, శుక్రస్ఖలనమును రూపుమాపి, శరీరమున కెంతయో బలమిచ్చును. శే 1 కి రు 1-0-0 శే 5 కి రు 4.

నెం 4 రు

భృంగామలక తైలము.

ఇదిశిరస్సుయందు మర్దించి అభ్యంగము జేసినచో కండ్లమంటలు మాడుపోట్లు, కాళ్లమంటలు, దారుణము, నిక్కాకలు, పోట్లు, చిరకాలమునుండి బాధించెడు తలనొప్పులు, మాయమైపోవును.

6 ఔ సీసా 1 కి రు 0-12-0

నెం 5 రు

సుధారసం.

ఇదిదుష్టస్త్రీ సాంగత్యముచే గలుగు తెలుపు, పసుపు, యెరుపు, కాక మొదలగు వ్యాధులను మందు యంతయెక్కువగా సేవించినన అంతవేగముగా బోగొట్టును. 6 ఔ సీసా 1 కి రు 1-0-0

నెం 6 రు

శారదారసం.

ఇదిసవామేహమువల్లగాని, సామాన్యదారుణముచేగాని, రక్తము చెడి శరీరమందుపొడలు, చర్మము పొట్టుమాదిరివూడుట, మొదలగు రక్తదోషముచేగలుగు వ్యాధుల బోనడచి, రక్తమును శుభ్రపరచును. 6 ఔ సీసా 1 కి రు 1-0-0 5 సీసాలకు 4-0-0

నెం 7 రు

అజీర్ణంమాత్రలు.

ఇదిబాలురకు, అల్లపురసములోగాని వాముర సములోగాని 2 లేక 3 మాత్రలను చాదియిచ్చినచో అజీర్ణము నామూలముగా హరించి విరేచనములను జేసి మలబద్ధకమును పారదోలి, ఆకలిబుట్టించును,

100 మాత్రల సీసా 1 కి 0-8-0 50 మాత్రలు 0-5-0

షరా, యింకామావద్దనేకమందులు, భస్మములు, దొరకును. వ్రాసినచో మాకెట్లాగులు బంపబడును. మందులు వీపీగాబంపబడును. పోస్టుఖర్చులు కొనువారే భరించవలెను. వ్యాధులయొక్క గుణముల దెలసినంతవరకు విపులముగా వ్రాసినచో మందులబంపుదుము మరియు, మేము, క్షయ, కుష్ఠు, ప్రమేహము, బహుమూత్రము, మధుమేహము, ఉబ్బసము, మొదలగు క్రూరవ్యాధులను చక్కగా చికిత్స చేయుదుము వలయువారు, ప్రత్యక్షముగా గాని లెటరుద్వారాగా గాని మాట్లాడవచ్చును.

RADHA PRESS, GUNTUR.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.

2 రాజా వెల్లపురవల రాఘవేంద్రరావు బహద్దూర్,
జాగిరిదారుగారు, నవాబుపేట.

ఈనెల సొమ్ముచెల్లించిన చందాదారులు.

1 దంటు లక్ష్మీకాంతారావుగారు, సుద్దపల్లి.

2 పుచ్చా పట్టాభిరామయ్యగారు, అసిష్టాంటుకరణం తుమ్మలచెర్వు.

3 ముదిగొండ నాగవీరశాస్త్రిగారు, సికింద్రాబాదు.

4 లంకా అంబయ్యశాస్త్రిగారు, అంబాపురం.

5 శ్రీగిరిరాజా లక్ష్మీనరసింహంగారు విలేజిమున్సిఫ్, తాళ్ళూరు.